క్లుప్తంగా

కాచిగూడ నూతన ఏసీపీగా శ్రీనివాస్


అభినందిస్తున్న కాచిగూడ ఇన్‌స్పెక్టర్ రామలక్ష్మణరాజు

కాచిగూడ: కాచిగూడ డివిజన్ ఏసీపీగా కస్తూరి శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఇంటలిజెన్స్‌లో ఏసీపీగా పనిచేసిన శ్రీనివాస్ బదిలీపై కాచిగూడ డివిజన్‌కు ఏసీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏసీపీ ఆకుల శ్రీనివాస్ హెచ్‌ఆర్‌సీకి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఏసీపీ కస్తూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాచిగూడ, అంబర్‌పేట డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం కాచిగూడ ఇన్‌స్పెక్టర్ రామలక్ష్మణరాజు, ఎస్సైలు వీరమల్లయ్య, నరేష్, సురేష్‌లు ఏసీపీకి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

బీసీ సంక్షేమ సంఘం నుంచి బహిష్కరణ

కాచిగూడ: ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు నాయని భరత్‌ను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నుంచి బహిష్కరిస్తున్నట్లు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. సంఘం నియమనిబంధనలకు విరుద్ధంగా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ.. సంఘానికి ప్రజల్లో చెడ్డపేరు తీసుకొస్తున్నారని కార్యకర్తల పట్ల దురుసుగా వ్యవహరిస్తుండటంతోనే శాశ్వతంగా తొలగిస్తూ.. బహిష్కరించినట్లు ఆయన ప్రకటించారు. నాయని భరత్‌కు సంఘానికి ఎలాంటి సబంధం లేదని స్పష్టం చేశారు.

జీవో 46ను రద్దు చేయాలి

లాలాపేట: పాత పద్ధతిలోనే పోలీసు ఉద్యోగాల నియామకాలు చేపట్టాలని, జీవో 46ను రద్దు చేయాలని ఓయూ జేఏసీ నాయకులు డిమాండ్ చేస్తూ ఆదివారం ఓయూలో ఆర్ట్స్ కళాశాల ఎదుట పలువురు అభ్యర్థులు మోకాళ్లపై నడుస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలీసు బోర్డు ప్రకారం క్వాలీఫై అయిన వారికి ఈ జీవో వల్ల తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఈ జీవో ప్రకారం ఫలితాలు ప్రకటిస్తే అనేక మందికి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 46 జీవోను రద్దు చేయాలని లేకపోతే అసెంబ్లీ, డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, మధు, ప్రవీణ్,ఆకాష్, భీమ్‌సేన్ పాల్గొన్నారు.

'బ్లూ ఎకానమీ అండ్ ఇండియా'పై ఉపన్యాసం

లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'బ్లూ ఎకానమీ అండ్ ఇండియా' అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాండిచ్చేరి యూనివర్సిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్, జీ–20 స్టీరింగ్ కమిటీ సభ్యులు ప్రొ. సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ.. భారతదేశం ఆర్థికాభివృద్ధికి సముద్ర తీరప్రాంత భద్రత కోసం అండమాన్, నికోబార్ దీవుల ప్రాముఖ్యం, భారత్ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. నీలి ఆర్థిక వ్యవస్థలో ఫిషరీస్, ఆక్వా కల్చర్, సముద్రపు మైనింగ్, వాణిజ్యం, ప్రయాణం, పర్యాటక రంగంలో చేస్తున్న అభివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డా. చంద్రు, ప్రొఫెసర్లు సతీష్ చంద్ర, శ్రీలత బోస్, జేఎల్ ఎన్‌రావు, కృష్ణకుమార్, చలమల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభించాలి

లాలాపేట: రాష్ట్ర వ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న పశు వైద్యశాలలను పునరుద్ధరించాలని మంచిర్యాల జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ చైర్మన్ కొమ్ము అశోక్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజు యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలు, సీజనల్ వ్యాధుల నుంచి టీకాలు, నట్టల మందులు తదితర సమస్యలను బాల్‌రాజు యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాలను సీఎం కేసీఆర్, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా బాల్‌రాజు హామీ ఇచ్చారన్నారు.

యువకుడి అదృశ్యం

అడ్డగుట్ట: తల్లి మందలించిందని ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ దయాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈస్ట్ మారేడుపల్లిలోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన ప్రభాస్(19) సోఫా రిపేర్ పని చేస్తుంటాడు. కొంత కాలంగా దురలవాట్లకు బానిసైన ప్రభాస్‌ను తల్లి మందలించింది. శనివారం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి ఎంతకీ రాకపోవడంతో ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.


కాచిగూడలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను సత్కరిస్తున్న సుభాష్ పటేల్


తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

ఆలయాల వద్ద బోనాల సందడి


అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న మాజీ ఎంపీ వీహెచ్, ఎమ్మెల్యే కాలేరు

అంబర్‌పేట్/ ముషీరాబాద్ జోన్ పరిధిలో బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం జరిగిన బోనాల ఉత్సవాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పట్టు వస్త్రాలు, కానుకలను సమర్పించి తమ మొక్కులను చెల్లించుకోగా.. ఆలయ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. పోతరాజుల విన్యాసాలు, డప్పుల చప్పుళ్లతో ఆలయాల వద్ద బోనాల సందడి నెలకొంది.

– అంబర్‌పేట్ జోన్ బృందం




జెమినికాలనీ పోచమ్మ దేవాలయంలో మంత్రి తలసాని, ఎమ్మెల్యే ముఠా గోపాల్


బీజేపీ రాజ్యసభ ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు


నింబోలిఅడ్డా మహంకాళి ఆలయంలో హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ


గోల్నాకలో అమ్మవారికి బోనం సమర్పిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్


మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్


డీడీ కాలనీలో బీఆర్‌ఎస్ అంబర్‌పేట ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి


మహంకాళి వేడుకల్లో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి


మహంకాళి అమ్మవారిని దర్శించుకుంటున్న దత్తాత్రేయ


మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్


బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు


బోనాల వేడుకల్లో పాల్గొన్న నల్లకుంట కార్పొరేటర్ వై. అమృత


లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో కాంగ్రెస్ సీనియర్ నేత వీ.హెచ్


రాంనగర్‌లోని అమ్మవారి దేవాలయంలో బ్రాహ్మణ సంఘం యువజన విభాగం అధ్యక్షులు రవికుమార్


కార్మిక నాయకులు వి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు


అడిక్‌మెట్‌లో టీజేఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నర్సయ్య


బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్ కె.రవిచారి


టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్‌ముదిరాజ్


బీఆర్‌ఎస్ నాయకులు ఎర్రం శేఖర్


ముషీరాబాద్ మహంకాళి దేవాలయంలో మాజీ కార్పొరేటర్ ఎడ్ల భాగ్యలక్ష్మిహరిబాబుయాదవ్


సీపీఐ నేత సురేందర్‌ను సన్మానిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు


గాంధీనగర్‌లో..


జవహర్‌నగర్‌లో..

దేశ ప్రగతికి చిన్నరాష్ట్రాల ఏర్పాటు అవసరం

కాచిగూడ: భారతదేశ ప్రగతి, అభివృద్ధికి చిన్న రాష్ట్రాల ఏర్పాటు అవసరమని మెట్టా రామారావు ఐఆర్‌ఎస్ (రిటైర్డ్) అన్నారు. ఆదివారం ఆళ్ల రామకృష్ణ చీఫ్ ఇంజినీర్ (రిటైర్డ్), నగేష్‌భూషణ్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ.. దేశంలోని పెద్ద రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలు రాజకీయ బలంతో దేశంలోని వనరులను అధికంగా వినియోగించుకుంటున్నాయని ఆరోపించారు. పెద్ద రాష్ట్రాల పెత్తనం దేశంలోని చిన్న రాష్ట్రాలపై పడుతోందన్నారు. రాష్ట్రాల ప్రజల సంఖ్యతో ప్రాంతీయ అసమానతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని రాష్ట్రాల విభజన వల్ల తెలంగాణ, జార్ఖండ్, చతీస్‌ఘడ్ రాష్ట్రాలు అన్ని రంగాల్లో గొప్ప అభివృద్ధిని సాధించాయని అభిప్రాయపడ్డారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుతో పరిపాలనా సౌలభ్యం, ప్రజాస్వామ్య విలువలు, ప్రాంతీయ అసమానతలు తొలగుతాయన్నారు. దేశంలో మరో 19 రాష్ట్రాలను ఏర్పాటు చేసి 47 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలతో దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రజా రవాణా వ్యవస్థను పరిరక్షించాలి


మాట్లాడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ డి.సుధాకర్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో ప్రజా రవాణా వ్యవస్థను పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సుధాకర్ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీఎస్‌ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ అనేది ప్రజల సంస్థ అని దాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆర్టీసీ సంస్థను దోపిడీ చేస్తున్నారని ఆ సంస్థను కాపాడుకోవడానికి ప్రజా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ కె.రాజిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్లే ఆర్టీసీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ప్రజారవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ వీ.ఎస్.రావు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఐఎఫ్‌టీయూ కార్యదర్శి కె.శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు వీ.ఎస్.బోస్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

కాచిగూడ: జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో కాచిగూడకు చెందిన కరాటే విద్యార్థులు పసిడి, రజత పతకాలను సాధించారు. జపాన్ కరాటే అసోసియేషన్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్, ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ పాల్గొని విజేతలను అభినందించి సత్కరించారు. ఆదితి, యశ్వీ, కారుణ్యలకు గోల్డ్, అఖిల, సంజీవిని, రేవంత్‌లకు సిల్వర్, సాత్విక్, ప్రదీప్, కౌషల్‌లకు బ్రౌంజ్ మెడళ్లను సాధించారు. ఈ సందర్భంగా కోచ్ మాట్లాడుతూ.. పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలంటే కరాటేను నేర్పించాలని తల్లిదండ్రులు మార్షల్‌ఆర్ట్స్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు.


విద్యార్థులతో కరాటే కోచ్ దామోదర్‌నాయక్

బ్రాహ్మణ ఆత్మీయ శంఖారావాన్ని జయప్రదం చేయండి


మాజీ ప్రధాని పీవీ కుమారుడు ప్రభాకర్‌రావుకు ఆహ్వానం అందజేస్తున్న దృశ్యం

నల్లకుంట: ఈ నెల 23న ఉమ్మడి కరీంనగర్ హుజూరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన బ్రాహ్మణ ఆత్మీయ శంఖారావాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి (టీబీఎస్‌ఎస్) అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు అన్నారు. ఆదివారం మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు కుమారుడు పీవీ ప్రభాకర్‌రావును ఆయన నివాసంలో కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. తెలంగాణ బ్రాహ్మణ ప్రముఖులు, అఫీషియల్స్ ప్రొఫెషనల్స్, బేవరీజెస్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్, బ్రాహ్మణ ప్రముఖులు రాధాకృష్ణమూర్తి, నీలకంఠం, డాక్టర్ నగేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్‌లను కూడా కలిసి ఆహ్వానం అందజేశామన్నారు. టీబీఎస్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు విష్ణుదాస్ గోపాల్‌రావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంత్రి సునిల్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలి

లాలాపేట: ప్రజలకు కనీసం వైద్య సదుపాయాలను అందించే హాస్పిటల్ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. చేయిచేయి కలుపుదాం భవిష్యత్ తరానికి హాస్పిటల్ నిర్మిద్దామంటూ మాణికేశ్వర్‌నగర్ అఖిల పక్షం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షల్లో ఆదివారం ఈటల సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్పిటల్ కోసం దాదాపుగా వంద రోజులకు పైగా రిలే దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోడం దారుణమన్నారు. విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలు ప్రజలకు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, ఆలకుంట హరి, ఓర్సు శేఖర్, కృష్ణ, పాల్గొన్నారు.